తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
08 మే 2025
పేజీలు : 08

# ఫౌల్ట్రీకి విద్యుత్ కోతలు

- **కరెంటు అధికారుల నిర్లక్ష్యం**
- **మృత్యువాత పడుతున్న కోళ్లు**

**పర్వతగిరి, మే 07 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలకేంద్రానికి చెందిన కొంగ సత్యం బొందవాగు పక్కన తన వ్యవసాయ భూమిలో పౌల్ట్రీ ఫామ్ నిర్మించుకొని వ్యవసాయంతో పాటు పౌల్ట్రీ ఫామ్ ని కూడా చూసుకుంటున్నారు. ఈ నెల ఐదో తారీకు రాత్రి 10 గంటల 30 నిమిషాలకు పోయిన కరెంటు ఏడో తారీఖు ఉదయం 10 గంటల వరకు కూడా రాకపోవడంతో కోళ్లకు నీటి కొరత ఏర్పడి ఆటోలో వేరే దగ్గర నుండి నీటిని తీసుకొచ్చి కూలీల సహాయంతో కోళ్లను పెంచుతున్నారు. అయినా సమయానికి నీరు తగిన వెల్తూరు అందక కొన్ని కోడి పిల్లలు చనిపోయాయని ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ ఫార్మ్ యజమాని కొంగ సత్యం మాట్లాడుతూ కరెంటు అధికారుల నిర్లక్ష్యంతో ఒక రోజుకు దాదాపు పదివేల రూపాయల వరకు నష్టపోతున్నానని ఇలా రెండు మూడు రోజుల నుండి కరెంటు సప్లై నిలిచిపోవడంతో దాదాపు 50 వేల వరకు నష్టం పరిహారం వాటిల్లిందని వాపోయారు. కరెంటు బిల్లు ఏ ఒక్క రోజు కూడా మా మీటర్ దగ్గరకు వచ్చి స్కాన్ చేసి తీసింది లేదు, ఒక నెల బిల్లు పంపియకుండా పెండింగ్లో పెట్టి రెండు మూడు నెలలకు ఒకసారి పంపిస్తే 15 నుంచి 20,000 వేల రూపాయల బిల్లు వస్తుంది. ఒక్కసారి అంత పెద్ద మొత్తంలో బిల్లు చెల్లించాలంటే అధిక భారం అవుతుందని, ఏ నెల కా నెల బిల్లు చెల్లించుకుంటే తక్కువ మొత్తంలో తొందరగా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రెగ్యులర్ గా కరెంట్ బిల్లులు చెల్లించిన వారికి ఇలా కరెంటు కోతలు విధిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకొని 24 గంటలు కరెంటు సప్లై చేసే విధంగా చర్యలు చేపట్టాలి అన్నారు.


బాధిత ఫౌల్ట్రీ రైతు

### మూడు రోజుల వ్యవధిలో కొన్ని సార్లు ట్రిప్ అయినా కరెంట్

ఏదో మరమ్మతుల పేరుతో వినియోగదారులకు ఎలాంటి సమాచారం లేకుండా మూడు రోజుల వ్యవధిలో పర్వతగిరి టౌన్ ఫీడర్ దాదాపు 50 సార్లకు పైగా ట్రిప్ అయిందని, వేసవికాలంలో ఎన్నిసార్లు కరెంటు పోయి వస్తే టీవీలు కూలర్లు ఫ్రిజ్లు ఫ్యాన్లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోతాయని గ్రామస్తులు మండిపడుతున్నారు.

### విద్యుత్ అధికారుల పనితీరు ఇలా....

పర్వతగిరి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో విద్యుత్ అధికారులు కరెంటు తీగల కింద ఉన్న పెద్ద పెద్ద వృక్షాలైన మొక్కలైన కరెంటు తీగలకు తగిలితే కర్ర కోత మిషన్లు తెచ్చి మొదటికే కోసేస్తున్నారు. గతంలో అయితే కరెంటు తీగల కింద ఎంత పెద్ద చెట్టు ఉన్న పైకి ఎక్కి తీగలకు తగిలే కొమ్మలు మాత్రమే చెలిగేవారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న విద్యుత్ అధికారులు, లైన్మెన్, జూనియర్ లైన్మెన్ ఏ ఒక్కరు కూడా కరెంటు పోల్ ఎక్కే స్థితిలో లేరని చెట్లు ఎక్కి కొమ్మలు కొట్టే వారెవరు అని గ్రామస్తులు చర్చించుకుంటారు.

### మొక్కలు నాటించే పనిలో ప్రభుత్వాలు కోపించే పనిలో విద్యుత్ అధికారులు

గత ప్రభుత్వాలు పచ్చదనంతో పల్లెలు కళకళలాడే విధంగా ఉండాలనే ఉద్దేశంతో తెలుగుదేశం ప్రభుత్వంలో జన్మభూమి కార్యక్రమం పేరిట టిఆర్ఎస్ ప్రభుత్వంలో హరితహారం కార్యక్రమం పేరిట ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నర్సరీల పెంపకం, మొక్కలు రోడ్డు కిరువైపులా మొక్కలు నాటి గ్రామపంచాయతీ సిబ్బంది చేత, ఈజీఎస్ పనుల చేత నాటిన మొక్కలకు పరిరక్షించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటుంటే, ఒకవైపు విద్యుత్ అధికారులు కరెంటు తీగలకు తగులుతున్నాయన్న పేరుతో నాటిన మొక్కలను మొదటికే నరకడం మొదలుపెట్టారు. మొక్కలను సంరక్షించే సంబంధిత అధికారులు విద్యుత్ అధికారులపై తగిన చర్యలు తీసుకొని నాటిన చెట్లను కాపాడాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు, వృక్ష ప్రేమికులు అన్నారు.



# అప్పుల్లో సంక్షేమం ఆపం

- **పేదవారి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం**
- **రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ములుగు ప్రతినిధి, మే 07(జనంసాక్షి) :** రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని వాజేడు మండలం టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నాగారం నుండి పాయబట్ల వరకు 400 లక్షలు తో బిటి రోడ్డు నిర్మాణ పనులు,150 లక్షల అంచనా విలువ తో వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఎడ్చర్లపల్లి నుండి ముత్తారం వరకు 300 లక్ష లతో బిటి రోడ్డు నిర్మాణం పనులను శంకుస్థాపనలు, 14 లక్షలతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనము ను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి ప్రారంభించినారు. అనంతరం కొంగాల గ్రామం 57 మందికి , నాగారం గ్రామం 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు. అనంతరం వెంకటాపురం మండలం కేంద్రం లో అంచనా విలువ 60 లక్షల నిధులతో ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ (పిఆర్) కార్యాలయ భవన నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, మిగతా 2లో..



# సకాలంలో ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జైపూర్, మే 7 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని గంగిపల్లి గ్రామ పంచాయతి లో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గంగిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం సకాలంలో అన్ని ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జైపూర్ ఎంపిడిఓ జి. సత్యనారాయణ , ఎంపీఓ శ్రీపతి బాపు రావు , హౌసింగ్ ఏఈ కాంక్ష , పంచాయతి కార్యదర్శి శ్రీ ఏ.సత్యనారాయణ , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు హాజరైనారు.

# నేటి నుండి హేమాచలుడి బ్రహ్మోత్సవాలు షురూ

- **శ్రీలక్ష్మినరసింహుడి బ్రహ్మోత్సవాల జాతర అంకురార్పణతో మొదలు...**
- **దేవాదాయ, ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహణ**





**మంగపేట మే07(జనంసాక్షి) :** మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుండి షురూ అయినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ తెలిపారు. శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్ల బ్రహ్మోత్సవాలు నేటి నుండి మే 17 వరకు దేవాదాయ, ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శ్రీ హేమాచల క్షేత్రములో మహిమాన్విత అష్టాభుజ ఉగ్ర నరసింహస్వామిగా కొలువైన లక్ష్మీనరసింహునికి అమ్మవార్లకు ప్రతి ఏటా వైశాఖ శుద్ధ ఏకాదశి (అభిజిత్ లగ్నం) లో వైభవంగా కళ్యాణం జరపించడం ఆనవాయితీగా వస్తుంది. నేటి నుండి తొమ్మిది రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి చెందిన రుత్వికులు అమరవాది మురళీకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో యాజ్ఞికులు నిత్యపూజలు నిర్వహించనున్నారు. దేవాదాయ ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో హేమాచల క్షేత్రం, ఆలయ తిరు మాడవీధులతో పాటు బ్రహ్మోత్సవ ఉత్సవాలకు సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ, దేవాదాయ ధర్మదాయశాఖ పరకాల డివిజన్ పరిశీలకులు కవిత, ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ లు తెలిపారు. నేడు మొదటి రోజైనా గురువారం ఉదయం 9 గంటలకు విశ్వక్సేన పూజ, భగవత్ పుణ్యాహవాచనం, రక్షాబంధనం స్వామివారి ఉత్సవమూర్తులకు స్నపనం (ఉత్సవాంగ స్నపనం) ఆళ్వార్ల తిరుమంజనంతో ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు అంకురార్పణతో స్వామివారి బ్రహ్మోత్సవాలు మొదలవుతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రవణం సత్యనారాయణ తెలిపారు.

# సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

● జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

పెంచికల్ పేట్ మే,7 (జనంసాక్షి) : భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని పెంచికల్ పేట మండలం దరోగపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని పెంచికల్ పేట మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందని, ఈనెల 20వ తేదీ వరకు మండలంలోని 19 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుండి భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామంలో 3 రోజులపాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి దరఖాస్తును నమోదు చేయడం జరుగుతుందని, ప్రజలు తమ భూ సమస్యలపై దరఖాస్తు



చేసుకోవాలని తెలిపారు. మండలంలో 3 బృందాలను ఏర్పాటు చేసి కార్యచరణ ప్రకారం నిర్ణీత తేదీలలో ఉదయం 9 గంటలకు నుండి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సాదా బైనమాలు, లావుని పట్టా భూములు కొనుగోలు చేసిన వారి వివరాలు తీసుకొని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలకు సమస్యలకు సంబంధించి దరఖాస్తు నమూనాను ముందుగానే అందించడం జరుగుతుందని, దరఖాస్తులను సరిగా పూరించి రెవెన్యూ సదస్సులో అందించాలని, అధికారులకు సహకరించాలని తెలిపారు. అనంతరం మండలంలోని చెడ్వాయి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. దరఖాస్తుదారుల వివరాలు నమోదు చేయాలని, పరిష్కారానికి వీలున్న దరఖాస్తులను అక్కడే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ, ఓ ఆర్ ఎస్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, గోనెసంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు రసీదు జారీ చేయాలని, రైతులు, ధాన్యం వివరాలను ట్యాబ్ లలో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు వెంకటేశ్వర్ రావు, కవిత, శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు సంస్థాగత మద్దతు

● జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవి కిరణ్

మంచిర్యాల ప్రతినిధి, మే 7 (జనంసాక్షి) : జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంస్థాగత మద్దతు బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ బ్యాంకు మద్దతుతో ఎం ఎస్ ఎం ఈ క్రింద తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాలలోని జిల్లా పరిశ్రమల కేంద్రాలలో ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తుందని, తద్వారా మార్కెట్ యాక్సిస్, క్రెడిట్ లభ్యత, పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత, అనుభవం కలిగిన వ్యక్తుల నుండి ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్ లను ప్రతి జిల్లాకు నియమించేందుకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మేనేజ్మెంట్/కామర్స్, ఇంజనీరింగ్ నేపథ్యంలో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌కు ప్రాధాన్యత ఉంటుందని, అర్హత, ఆసక్తి గలవారు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆన్లైన్లో www.nimsme.gov.in వెబ్ సైట్ లో, జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎస్ -25 లో గల జిల్లా పరిశ్రమల కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు.



## వైభవంగా సాగిన సామూహిక కుంకుమ పూజలు

నెక్కొండ, మే 7(జనంసాక్షి): నెక్కొండ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. వైశాఖ శుద్ధ దశమి వాసవి అమ్మవారి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని నెక్కొండ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు ఏటేటా నిర్వహిస్తుండడం విశేషం. దీనిలో భాగంగా బుధవారం ఉదయం ఆలయంలోని అమ్మవారి మూలవిరాట్టుకు పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలోని కళ్యాణ మండపంలో అమ్మవారికి విశేష కుంకుమ పూజలు జరిపారు. ఆలయ అర్చకులు బివియన్ శాస్త్రి ఆధ్వర్యంలో అర్చకులు గోపాలకృష్ణమూర్తి శర్మ, వేద జ్యోతిష పండితులు శ్రావన్ శాస్త్రి పర్యవేక్షణలో పూజలు సాగాయి. గణపతి పూజ గౌరీ పూజ కుంకుమ పూజ చేసి అమ్మవారికి హారతి నైవేద్యం సమర్పించారు. వేద పండితుల ఆశీర్వచన అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారికి ఒడి బియ్యం, నూతన వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు గుంటుపల్లి ప్రభాకర్ రావు, వాసవి జయంతి ఆర్యవైశ్య సంఘ పట్టణ కమిటీ ప్రతినిధులు దొడ్డ విజయ్, నగేష్, మాజీ సొసైటీ చైర్మన్ లు మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి , భూపతి వీరన్న, నంగునూరు శివయ్య,గందే రాజు, చారుకొండ నరేష్, కన్నె గుండ్ల అశోక్ , గుమ్మడవెల్లి లక్ష్మీనారాయణ, రాయిడి లక్ష్మయ్య, బొల్లం పూర్ణ చందర్, శివ,పాలకుర్తి వెంకటేశ్వర్లు, లింగమూర్తి, కొత్తపల్లి రాజు, కర్నాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# నిజమైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలి

● మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్లు

రామకృష్ణాపూర్, మే 07 (జనంసాక్షి): నిజమైన లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలని క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ రాజుకు మాజీ కౌన్సిలర్లు రామిడి ఉమాదేవి-కుమార్, జిలకర మహేష్ లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వెల్లడించిన డబుల్ బెడ్రూం ఇండ్లలో అవకతవకలు జరిగాయని, అర్హత లేని వారికి ఇండ్లను కేటాయించారని ఆరోపించారు. నిలువునా నీడ లేనివారికి కేటాయించకుండా ఇండ్లు, జాగా ఉన్నవారికి కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు. తమ వార్డులో చాలామంది ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నారని అర్హులైన లబ్ధిదారులపై మరోసారి పున: పరిశీలన చేయాలని కమిషనర్ నీ కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కౌన్సిలర్లతో పాటు వార్డు ప్రజలు ఉన్నారు.



## ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడిగా మెరుగు యాకయ్య...

బిజెపి మండల ఉపాధ్యక్షులుగా కందాల చంద్ర మౌళి





చెన్నారావుపేట, మే 7(జనం సాక్షి): బిజెపి చెన్నారావుపేట మండల ఉపాధ్యక్షుడిగా కందాల చంద్రమౌళి, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా మెరుగు యాకయ్యలను నియమించారు. ఈ మేరకు బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డిలు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పనితనాన్ని గుర్తించి ఈ పదవి అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండలంలో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేస్తామని వారు తెలిపారు.

# అప్పుల్లో సంక్షేమం ఆపం

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి శంకుస్థాపన చేశారు. పాత్రపురం గ్రామంలోని రైతు వేదిక లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మంత్రి పొంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, వాజేడు, వెంకటాపూరం మండలాలలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు.

భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. బుధవారం వాజేడు, వెంకటాపురం మండలాలలో జరిగిన పలు కార్యక్రమాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని గ్రామాల నిరుపేద ప్రజలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని అన్నారు. వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని 15 ఇండ్లు గ్రౌండ్ ఇండ్ల నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని వివరించారు. ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జిల్లాను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమములలో ఏఎస్పి శివం ఉపాధ్యాయ, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

మహబూబాబాద్ ప్రతినిధి, మే 7 (జనం సాక్షి) : గూడూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ధన్ రాజ్ స్మారకార్థ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు, లక్కీ సిజనల్ 2 టోర్నీ బుధవారం నాటికి 14వ రోజుకు చేరుకోగా మ్యాచ్ నిర్వహించిన టీంలో కొత్తగూడ టిమ్ గెలుపొందగా అట్టి మ్యాచ్ లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు మాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ను గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ సునావత్ రమేష్ నాయక్ అందచేశారు.

# ఉగ్రదాడికి నిరసనగా బంద్

• ఆపరేషన్ సింధూర్‌కు విజయోత్సవ ర్యాలీ



**చెన్నూర్, మే, 7(జనంసాక్షి):** పట్టణంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని నిరసిస్తూ బంద్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో వాణిజ్య, వ్యాపార సంస్థలు, స్వచ్ఛందంగా దుకాణాలను మోసివేసి సంఘీభావం తెలిపారు. అమాయకులైన పర్యాటకులను చంపడం ఏమైనా చర్య అని ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ ఉగ్రదాడికి ప్రతి చర్యగా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూరకు బలాన్ని చేకూర్చుతూ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ,బైకులపై కొత్త బస్టాండ్ నుండి పాతబస్టాండ్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నీలగిరి వనాలతో లాభాలు



టీజీఎఫ్డీసీ డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి

**బెల్లంపల్లి, మే 7, (జనంసాక్షి):** నీలగిరి వనాలతో ఎన్నో లాభాలున్నాయని, వీటిపై అవగాహన పెంచుకోవాలని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ(టీజీఎఫ్డీసీ) కాగజ్ నగర్ డివిజనల్ మేనేజర్ శ్రీ శ్రావణి అన్నారు. తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని "నీలగిరితో నా స్నేహం" పేరిట బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలోని బొప్పారం శివారులో ఉన్న అటవీ ప్రాంతంలో పెంచుతున్న నీలగిరి వనంలో బుధవారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ మాట్లాడుతూ నీలగిరి వనాల ద్వారా కాగితం తయారీకి అవసరమయ్యే కలప లభ్యమవ్వడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదం చేస్తున్నాయన్నారు. ఒకే చోట వేలాదిగా పెంచే నీలగిరి చెట్ల ద్వారా అధిక మొత్తంలో ఆక్సిజన్ విడుదల చేస్తూ పరిసర ప్రాంతాల్లో ఉన్న కాలుష్యాన్ని నియంత్రిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు నీలగిరి చెట్లు పెంచే దశ నుంచి కోత వరకు, ఆ తర్వాత కాగితం తయారీకి అవసరమయ్యే కలపను రవాణా చేసే వివిధ దశల్లో జరిగే పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో టీజీఎఫ్డీసీ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, బెల్లంపల్లి రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ వి.సునీత, డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ దుర్గం నరేష్, వాచర్లు మొండి, సంజీవ్ పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నిమ్మల నాగరాజ్ నియామకం



**మహబూబాబాద్ ప్రతినిధి, మే 7 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన నిమ్మల నాగరాజు ముదిరాజ్ ఉద్యమంలో బిసి రిజర్వేషన్ల సాధన కోసం క్రియాశీలకంగా పనిచేసిన నాగరాజుకు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లల్లూ ముదిరాజ్ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది తెలంగాణ మత్స్య పారిశ్రామిక సంఘం రాష్ట్ర చైర్మన్ సాయి కుమార్ తెలంగాణ మత్స్య పరిశ్రామిక సంఘానికి అకౌంటెంట్ గా నియమించరు అతని సేవలని గుర్తించి మత్స్య పారిశ్రామిక సంఘంలో స్థానం కల్పించినందుకు రాష్ట్ర ముదిరాజ్ సంఘం బాద్యులకు నాగరాజ్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలియచేశారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతి



**బెల్లంపల్లి, మే 7, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలంలోని 17 గ్రామపంచాయతీలలో అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ, ఎంపీడీఓ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ బెల్లంపల్లి మండలంలోని 17 గ్రామపంచాయతీలలో అన్ని గ్రామాలలో గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు సెలెక్ట్ చేయాల్సి ఉండగా గ్రామాలలో కొందరు నాయకులు తమ ఇష్టారాజ్యంగా తమ అనుచరులకు, అర్హత లేని వారికి, పక్కా ఇండ్లు ఉన్న వారికి కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జాబితాలో ఉన్నట్టు ప్రజలకు అనుమానంగా ఉందని అన్నారు. బెల్లంపల్లి మండలంలోని 17 గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యాలయం నోటీసు బోర్డుపై మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను అంటించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ బెల్లంపల్లి మండల కార్యదర్శి కామ్రేడ్ బొంతల లక్ష్మీనారాయణ, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కామ్రేడ్ మేకల రాజేశం, బెల్లంపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి కామ్రేడ్ గోమాస గంగారం పాల్గొన్నారు.

# పుష్కరాలపై పంచాయతీరాజ్ శాఖ సమీక్ష సమావేశం



**కాళేశ్వరం, మే07, (జనంసాక్షి):** ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో మే 15 నుండి 26 వరకు జరగబోవు సరస్వతీ పుష్కరాలను పురస్కరించుకొని కాళేశ్వరం గ్రామ పంచాయతీలో పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మరియు రూరల్ వాటర్ సప్లై ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.అంతకు ముందు అధికారులతో కలిసి ఆయన క్షేత్ర స్థాయిలో పర్యటించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ తరఫున చేయవలసిన పనులపై, మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ తరఫున చేయవలసిన పనులపై, గ్రామపంచాయతీ తరఫున చేయవలసినపై దిశానిర్దేశం చేయడం జరిగినది. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్ ఈఎన్సి కనకరత్నం, మిషన్ భగీరథ ఈఎన్సి కృపాకర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య, మహాదేవపూర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీఓ ప్రసాద్, కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు



**పాలకుర్తి, మే07 (జనంసాక్షి):** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి మాత కన్యకాపరమేశ్వరీ జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్నుల పండువగా అత్యంత వైభవంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని పంచగళ్లలో ఆర్యవైశ్యులు వాసవి మాత అమ్మవారికి కుంకుమ పూజ, వడి బియ్యం కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు రాపాక రఘు, తమ్మి రాంబాబు, మహిళ భక్తులు పాల్గొన్నారు.

# సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు సంస్థాగత మద్దతు

• జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవి కిరణ్

**మంచిర్యాల ప్రతినిధి, మే 7 (జనంసాక్షి):** జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంస్థాగత మద్దతు బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ బ్యాంకు మద్దతుతో ఎం ఎస్ ఎం ఈ క్రింద తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాలలోని జిల్లా పరిశ్రమల కేంద్రాలలో ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తుందని, తద్వారా మార్కెట్ యాక్సిస్, క్రెడిట్ లభ్యత, పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత, అనుభవం కలిగిన వ్యక్తుల నుండి ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్‌లను ప్రతి జిల్లాకు నియమించేందుకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఇంజనీరింగ్ నేపథ్యంలో గ్రాడ్యుయే షన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కు ప్రాధాన్యత ఉంటుందని, అర్హత, ఆసక్తి గలవారు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆన్లైన్లో www.nimsme.gov.in వెబ్ సైట్‌లో, జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎస్-25లో గల జిల్లా పరిశ్రమల కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు.

# బాధిత కుటుంబాలకు అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి




**రాయపర్తి,మే07(జనంసాక్షి):** రాయపర్తి మండలంలోని జగన్నాథపల్లి, ఊకల్, పానిష్తండా, కొండూరు గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి ఆర్థికసహాయం, బియ్యం అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఎల్లప్పుడూ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు. పేద ప్రజలకు సహాయం చేయడమే లక్ష్యమని,ఇకముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగారెడ్డి,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి,లేతాకుల మధుకర్ రెడ్డి,పరుపాటి రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆనంతుల కృష్ణ రెడ్డి,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్,ఎద్దు రమేష్,ఎల్లస్వామి, సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, దికొండ సంతోష్, సదా శ్రీనివాస్,చందు లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలు జరిగే ప్రదేశాలు



**కాళేశ్వరం, మే07,(జనంసాక్షి):** బృహస్పతి మిధున రాశిలో ప్రవేశంతో అంతర్వాహిని అయిన సరస్వతీనది పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. 15-05-2025 నుండి 26-05-2025 వరకు 12 రోజులపాటు సరస్వతీనది పుష్కరాలు అత్యంత వైభవపేతంగా జరగనున్నాయి. పుష్కరవేళ ఆయా ప్రాంత క్షేత్రాలకు వెళ్ళి పవిత్రస్నానాలు ఆచరించి, పితృకర్మలు గావించి పునీతులు కావాలన్న సంకల్పంతో లక్షలాదిమంది భక్తులు సిద్ధం అవుతున్నారు. సరస్వతీనది ఉత్తరాఖండ్ రాష్ట్రం బద్రీనాథ్ దగ్గరలోని "మన" అనే గ్రామంలో పుట్టింది. అయితే ఈ నది అంతర్వాహిని. అందువల్ల సరస్వతి నదీ పుష్కరాలు "మన" గ్రామంలో జరుగుతాయి. అలాగే ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలోను, రాజస్థాన్ రాష్ట్రంలోని పుష్కర్ లోను, గుజరాత్ రాష్ట్రంలోని సోమనాథ్ త్రివేణి సంగమంలోను జరుగుతాయి.మన తెలంగాణా రాష్ట్రంలోని ప్రముఖ కాళేశ్వరంలోని త్రివేణీ సంగమంలోను సరస్వతీనదీ పుష్కరాలు జరుగన్నాయి.

# విద్యుత్తు తీగలా... యమ పాశాలా....



**కాళేశ్వరం, మే 07, (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో నిర్వహించే సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనులలో భాగంగా విద్యుత్ అధికారులు ప్రధాన రహదారి వెంబడి పెద్ద పెద్ద విద్యుత్ స్తంభాలు వేసి వాటికి వైర్లను అమరుస్తున్నారు. అయితే పాత స్తంభాలు రహదారికి ఇరువైపులా ఉన్న గృహాలకు దూరంగా ఉండగా ప్రస్తుతం వేస్తున్న విద్యుత్ స్తంభాలు గృహాలకు దగ్గరగా ఉండి గృహాల పైకి ఎక్కేవారికి ఆ కరెంటు తీగలు తగిలే అవకాశం ఉంది. ఈ విషయమై స్థానిక ఏఈ, లైన్ ఇన్స్పెక్టర్లకు ఎన్నిసార్లు విన్నవించిన ఆ తీగలు తొలగిస్తామని హామీ ఇస్తున్నారు తప్ప తొలగించట్లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ తీగలు గృహాలకు దూరంగా ఉండేలా చూడాలని లేదంటే విద్యుత్ తీగలు ప్రజల పారిట యమపాశాలై వారి ప్రాణాలు బలి గొంటాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి జయంత్యుత్సవాలు

• వాసవీ క్లబ్ రామప్ప 107/ఎ సభ్యులు



**ములుగు/వెంకటాపూర్,మే7 (జనంసాక్షి):** బుధవారం రోజున వాసవీ క్లబ్ రామప్ప 107ఎ మరియు ఆర్యవైశ్య మహాసభ వెంకటాపూర్ మండలం ఆద్వర్యంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత వారి కులదైవం ఇలవేల్పు అయిన వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా నల్లగుంట కృష్ణాలయంలో అంగరంగ వైభవంగా కుంకుమ పూజలు జరిగాయి. మండలంలోని ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో కుటుంబ సమేతంగా హాజరై పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య మహాసభ ములుగు జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి రమేష్, భూపాల్ పల్లి రూరల్ మండల అధ్యక్షులు శ్రీరాం రమేష్, హాజరయ్యారు. మండలాధ్యక్షులు కొమురవెల్లి కోటిలింగం, వాసవిక్లబ్ రామప్ప అధ్యక్షులు కటకం శివకుమార్,రేపాల సత్యనారాయణ, కొండ్లె కృష్ణమూర్తి,కటకం సతీష్ ,శిటికేశి చంద్రశేఖర్, కొమురవెల్లి శ్రీనువాస్, వేణు, రాజు,ఓమ సాంబయ్య, ఇమ్మడి సత్యనారాయణ, మండలంలోని మహిళలు పాల్గొన్నారు.పౌరోహితులు వంశీకృష్ణమాచార్యులు, నరేంద్ర స్వామి భక్తులకు ఆశీస్సులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ములకనూరులో వాసవి మాత జయంతి ఉత్సావాలు



**భీమదేవరపల్లి మే 07(జనంసాక్షి):** వాసవిమాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భీమదేవంపల్లి మండలం ములకనూరులో బుధవారం అంచురీస్ కన్వెన్షన్ హాల్లో ఆర్యవైశ్యులందరు ఘనంగా వాసవి మాతకు కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశం శాంతియుతంగా సుభిక్షంగా ఉండాలని వాసవి మాతను వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అంజూరపు వెంకట్రాజం,గౌరవ అధ్యక్షులు పెద్ది సూర్య ప్రకాశం,కార్యవర్గ సభ్యులు గంప రాజమౌళి, భూపతి సుధాకర్, భూపతి వీరన్న, గంప సురేష్, చోల్లేటి బిక్షపతి, గంప రోహిత్, మహిళలు సుద్దాల సరళ,అంచూరి ప్రదీపాదేవి,పెద్ది నాగలక్ష్మి,భూపతి నిర్మల,గంప వసంత,దిడ్డిగం గిరిజ,భూపతి అమృత, తదితరులు పాల్గొన్నారు.

# నెన్నెలలో పెను గాలిదుమారం

• విరిగిన స్థంబాలు, నిలిచి పోయిన కరెంటు



**బెల్లంపల్లి, మే 7, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలో బుధవారం తెల్లవారు జామున వీచిన పెను గాలి దుమరానికి తీవ్ర నష్టం వాటిల్లింది. వీచిన పెను గాలులకు విద్యుత్ స్తంబాలు విరిగిపడ్డాయి. ట్రాన్ఫర్మర్లు నేలకులాయి. మామిడి చెట్లు విరిగి పడ్డాయి. మామిడి కాయలు నేలరాలి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. పెను గాలుల విషయం తెలుసుకున్న బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ వెంటనే పెను గాలుల ప్రభావిత గ్రామాలను సందర్శించి బాధితులకు భరోసా ఇచ్చారు. నెన్నెల మండలం మైలారం గ్రామాన్ని సందర్శించిన ఆర్డీఓ హరికృష్ణ విరిగిన కరెంటు స్తంభాలను, నేల రాలిన మామిడిని, విరిగిన చెట్లను, వరిపంట పొలాలను పరిశీలించారు. బాధితులు ఎవరు అధైర్య పడవద్దని, నష్టం అంచనా వేసి నివేదిక ప్రభుత్వానికి పంపి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యుత్ ఏఈ రాజన్న ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదకన విద్యుత్ పునరుద్దరణ పనులను చేపట్టారు. విరిగిన చెట్లను పంచాయతీ సిబ్బంది తొలగింపు పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ మహేంద్రనాథ్, గిర్ధవర్ సులోచన రాథోడ్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్, మైలారం మాజీ ఎంపీటీసీ బొమ్మెన రాజగౌడ్, నాయకులు గురునాదం మల్లగౌడ్, బత్తిని బాలకృష్ణ, సందనవేణి సాయి, సందనవేణి సంతోష్, తాడూర్ సంతోష్, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేటీకే-5 ఇన్‌క్లైన్‌లో మహిళా విశ్రాంతి గదుల ప్రారంభోత్సవం



**భూపాలపల్లి, మే 7 (జనంసాక్షి):** భూపాలపల్లి సింగరేణి ఏరియా కేటీకే-5 ఇన్‌క్లైన్‌లో మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విశ్రాంతి గదులను బుధవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి గదులను ప్రారంభించారు. ప్రస్తుతం కేటీకే-5 ఇన్‌క్లైన్‌లో మహిళలు మొత్తం-35 ఉన్నారని వారిలో ఆధికారినిలు-7, సూపర్ వైజర్స్-6, టెక్నీషియన్స్-7, జనరల్ మజ్దూర్ బద్లీ వర్కర్-13 ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో భూగర్భ గనులలో కేటికే 5 ఇన్‌క్లైన్ లో మహిళా ఉద్యోగుల తో 3 సీమ్‌లోని ఎస్ ఎస్-15 డిస్ట్రిక్ట్ ను మొదటి షిఫ్టులో నడిపేలా ప్రణాళిక రూపొందించబడింది అని, ఇందులో మహిళా కార్మికుల భాగస్వామ్యం పెరిగే దృష్ట్యా, వారి సౌకర్యార్థం ప్రత్యేకంగా మహిళా విశ్రాంతి గదులు ఏర్పాటు చేయడం జరిగింది అని, మహిళా ఉద్యోగుల శ్రేయస్సు, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ గదులు వారి ఉద్యోగ జీవితాన్ని మరింత సౌకర్యవంతంగా, సురక్షితంగా మార్చడంలో సహాయపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ టు జీఎం ఎస్. కవీంద్ర, కేటీకే-1 గ్రూప్ ఏజెంట్ జె. వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ కే మారుతి, గని మేనేజర్ జకీర్ హుస్సేన్ , విభాగాల అధికారులు, గుర్తింపు సంఘ పిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి, ప్రాతినిథ్య సంఘ పిట్ సెక్రెటరీ చుంచుల గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వీర బ్రహ్మేంద్ర స్వామి ఆరాధన వేడుకలు



**నడికూడ, మే 7 (జనంసాక్షి):** శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆరాధన వేడుకలు బుధవారం నడికూడ మండల కేంద్రంలోని విశ్వ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. వీర బ్రహ్మేంద్రస్వామి చిత్రపటానికి పూలమాలలు అలంకరించి, వేద పండితుల మంత్రోచ్చారాల నడుమ పూజలు చేశారు. అనంతరం స్వామి వారికి పాలకాయలు సమర్పించి, కర్పూర హారతి ఇచ్చి పూజలు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహాల్ రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి, ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి, కార్యవర్గ సభ్యు లు క్రిష్ణాది సాంబయ్య చారి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పుష్కరాల పనుల వల్ల క్షేత్రవాసుల కష్టాలు





**కాళేశ్వరం,మే06,(జనంసాక్షి):** ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు మే15 నుండి 26 వరకు జరుగనుండడంతో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే సరి అయిన ప్రణాళిక లేకుండా హడావుడిగా పనులు ప్రారంభించడంతో కాళేశ్వరం ప్రజలకు కష్టాలు తప్పట్లేదు.ఆరు నెలల ముందు నుండే ప్రారంభించాల్సి పనులను రెండు నెలల ముందు ప్రారంభించడంతో ఆ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది.గత రెండు నెలలుగా దుమ్ము ధూళితో పాటు కరెంట్ లేక అష్టకష్టాలు పడుతున్నారు. అసలే ఎండాకాలం ఆపై కరెంట్ లేక ఉక్కపోతతో పిల్లలు,వృద్ధులు వడ దెబ్బ బారిన పడుతున్నారు.ఆర్చి నిర్మాణానికి అడ్డంగా కట్టెలు కట్టడం వల్ల గోదావరికి వెళ్ళే ప్రజలు నడవడానికి దారి లేక అవస్తలు పడుతున్నారు.రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ఇసుకకుప్పలు, కంకర, సిమెంటుబస్తాలు దర్శనమిస్తున్నాయి. వాటితో ఏర్పడే దుమ్ముతో ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న గృహాలన్నీ దుమ్ము పేరుకుపోయి ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు.పన్నెండు రోజులు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనకై ఏర్పాట్లు చేస్తున్న అధికారులు శాశ్వతంగా ఉండే గ్రామ ప్రజల పై దృష్టి సారించకపోవడం శోచనీయం.



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**శాయంపేట, మే 7 (జనంసాక్షి):** శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం గ్రామంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేతలు డా. దిలీప్ కుమార్, డా.విశ్వాతేజ్ మరియు మండల వ్యవసాయ అధికారి గంగ జమున వారి ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" రైతుల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకం, సాగు ఖర్చులను తగ్గించుట, అవసరం మేరకు రసాయనాలు వినియోగం, రైతు సోదరులు కొనుగోలు చేసిన విత్తనాల మరియు పురుగుల మందుల రసీదులను భద్రపరచుకోవడం, పంట మార్పిడి వలన కలిగే ప్రయోజనాలు, చెట్లను పెంచడం, సాగునీటిని ఆదా చేయడం వలన కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగశ్రీ, వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థులు, కొత్తగట్టు సింగారం గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం




**బెల్లంపల్లి, మే 6,(జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో యైద్యుల తిరుమల రెడ్డి 28వ పుట్టినరోజు సందర్బంగా అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, నేడు 336వ సారి యైద్యుల తిరుమల రెడ్డి పుట్టిన రోజు సందర్బంగా యైద్యుల తిరుమల రెడ్డి-కోమల్ రెడ్డి దంపతుల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒకపూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యవర్గ సభ్యులు పాతకాల కుమార్, నిచ్చకోలా గురుస్వామి, రాచకొండ గోవర్ధన్ రావు పాల్గొన్నారు.

## రైతులు రసాయన ఎరువులు మోతాదులో వాడాలి



**నేరడిగొండ మే7(జనంసాక్షి):** అవసరమేరకు రసాయన ఎరువులు వాడి నెల తల్లిని ఆరోగ్యానికి కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణవేణి అన్నారు. బుధవారం రోజన మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా పలువురు శాస్త్రవేత్తలు ఏఆర్ఎస్ అధిపతి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రామప్రసాద్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఎంఏఓ కృష్ణవేణిలు మాట్లాడుతూ పలు పంటలకు సంబంధించిన విషయాలను తెలపడం జరిగింది. అంతేకాకుండా ఫర్టిలైజర్ మందులు ఇష్టానుసారంగా వాడకుండా ఆలోచించి ఫర్టిలైజర్ మందులను ఉపయోగించుకోవాలని తెలిపారు. రైతులు వ్యవసాయ పనులపై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత




**రేగొండ, మే07(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన మంతెన రాజు ఇటీవల రేగొండ నుండి భూపాలపల్లి వెళ్తుండగా తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారు. వెంటనే ఆయన రేగొండ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించగా, అక్కడి పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ వివరాలు నమోదు చేశారు. తగిన చర్యల ద్వారా ఫోన్‌ను గుర్తించిన ఎస్సై ఎన్.సందీప్ కుమార్ బుధవారం తన చేతుల మీదుగా మొబైల్‌ను బాధితుడికి అప్పగించారు. సుమారు రూ.25,000 విలువైన మొబైల్ తిరిగి లభించడంతో బాధితుడు మంతెన రాజు రేగొండ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు వారి మొబైల్ ఫోన్‌లు పోగొట్టుకున్నా, లేదా దొంగతనానికి గురైనా, వెంటనే సిఈఐఆర్ పోర్టల్‌లో www.ceir.gov.in నమోదు చేయాలని ఈ పోర్టల్ ద్వారా ఫోన్ ట్రేస్ చేసి తిరిగి పొందే అవకాశాలు ఉంటాయని ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నవత సీడ్స్ గోలి నిరంజన్ రెడ్డికి స్వాగతం

- సత్యం సీడ్స్ మోహన్ రెడ్డి, జీఎంఆర్ సీడ్స్ గోపాల్ రెడ్డి
- గోలి నిరంజన్ రెడ్డికి స్వదేశ ఆగమన శుభాకాంక్షలు

**భీమదేవరపల్లి:మే07(జనంసాక్షి):** రైతాంగానికి నాణ్యమైన విత్తనాలను అందిస్తూ విశ్వసనీయతను సంపాదించుకున్న సత్యం సీడ్స్, జిఎంఆర్ సీడ్స్ సంస్థ పరిమిత స్థాయిలో ప్రారంభమైన ఈ సంస్థలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనేక రైతులకు నమ్మకంగా సేవలందిస్తూ విత్తన రంగంలో గౌరవస్థానాన్ని సంపాదించింది. ఇన్నేళ్లలో పంటల ఉత్పాదకతను మెరుగుపరిచే లక్ష్యంతో విస్తృతమైన పరిశోధనలు, నాణ్యమైన ఉత్పత్తి పద్ధతులు అమలు చేస్తూ, సత్యం, జిఎంఆర్ సీడ్ నూతన విత్తన జాతులను అభివృద్ధి చేయడంలో ముందుండింది. ఈ సంస్థ ఉత్పత్తులు అనేక రాష్ట్రాలలో రైతుల అభినందనను పొందాయి. ఈ సందర్భంగా నవత సీడ్స్ సంస్థ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ గోలి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, “రైతుల నమ్మకమే బలమైంది. సత్యం సీడ్స్ జిఎంఆర్ సీడ్స్ తరతరాల కోసం కూడా సుస్థిర వ్యవసాయానికి అనుకూలంగా ఉండాలని” అన్నారు. రాబోయే సంవత్సరాల్లో మరిన్ని ఆధునిక విత్తన జాతులను విడుదలచేయాలని లక్ష్యంగాపెట్టుకునిపనిచేయాలని సూచించారు.



# రేగొండ, భాగిర్తిపేట గ్రామాలల్లో భూ భారతి అవగాహన సదస్సులు

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జీఎస్సార్
- 10న జరిగే భూ భారతి సదస్సుకు రానున్న మంత్రి పొంగులేటి
- రేగొండ భూ భారతి సదస్సులో వెల్లడించిన ఎమ్మెల్యే



**రేగొండ,మే 07(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భూ భారతి పైలట్ మండలమైన రేగొండ మండలంలోని రేగొండ, భాగిర్తిపేట గ్రామాలల్లో బుధవారం తహసీల్దార్లు శ్వేతా, సత్యనారాయణల ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సుల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టాల జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి అవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సులువైన, పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్‌నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారన్నారు. ప్రజలకు ఆధార్ కార్డు ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, 10వ తేదీన రేగొండ మండలంలో ఒక గ్రామంలో జరిగే భూ భారతి అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, నాయకులు సాంబయ్య, క్రాంతి కుమార్, వీర బ్రహ్మం, సబీర్, తిరుపతి, భద్రయ్య, రైతులు ఉన్నారు.

## కరాటే సమ్మర్ క్యాంపును ప్రారంభించిన సీఐ వేణు



**స్టేషన్ ఘన్పూర్, మే 07 (జనంసాక్షి):** డివిజన్ కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కరాటే సమ్మర్ క్యాంపును సీఐ వేణు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ వేణు హాజరై మాట్లాడుతూ కరాటే అనేది ప్రతి ఒక్కరికి అవసరమని అన్నారు. అదేవిధంగా కరాటే అనేది మానసిక శారీరక దృఢత్వానికి ఉపయోగపడు తుందని అన్నారు. కరాటే తో పాటు ఆటలు నేర్చుకో వటంలో ముందంజులో ఉండటం వల్ల చదువులో కూడా ముందస్తుగా ఉంటారని అన్నారు. సమాజంలో మహిళలపై జరిగేటువంటి అరాచకాలకు నుండి వారి కి వారే రక్షించుకోవడానికి కరాటే చాలా అవసరమని అన్నారు. దీనికి నిదర్శనమే కడమంచి అక్షర నేడు కరాటేతో పాటు చదువులో కూడా నైపుణ్యత సాధించి దని, జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో చదువుకున్న కడమంచి అక్షర పదవ తరగతి ఫలితాల్లో జనగామ జిల్లా లో పదోవ తరగతిలో 570/600 మార్కులతో రెండో ర్యాంకు సాధించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అక్షర నిరుపేద కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠాలు చదివి జిల్లాలోనే రెండవ ర్యాంకు సాధించినందున కరాటే అసోసియేషన్ తరపున శాలు వాతో సన్మానించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ సీఐ వేణు, సావ్ లీన్ కుంగ్-ఫు కరాటే మాస్టర్స్ పెసరు సారయ్య, వంగ శ్రీనివాస్, గోనెల ఉపేందర్, పొదల రాజేష్, పొన్న కిషన్, శివ, మహమ్మద్ జావిద్, మహమ్మద్ రజాక్ లు పాల్గొన్నారు.

## రేకంపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించిన అదనపు కలెక్టర్

- ఇందిరమ్మ గృహాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ సంధ్యారాణి



**వరంగల్ ప్రతినిధి, మే7(జనంసాక్షి):** ఇందిరమ్మ పథకం కింద గృహ నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు గృహనిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి గృహ యజమానులను కోరారు. బుధవారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ గృహ లబ్ధిదారులతో అదనపు కలెక్టర్ గృహాలను పరిశీలించి మాట్లాడారు. గ్రామంలో మంచూరైన గృహాలలో అధిగృహాలు బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తయినట్లు అదనపు కలెక్టర్ పరిశీలించారు వీరిలో ఐదుగురు లబ్ధిదారులకు బిల్లులు అందజేసినట్లు తెలిపారు. గృహ లబ్ధిదారులు ఈ వేసవికాలంలో త్వరితగతిన గృహాలను పూర్తి చేసి ప్రభుత్వం అందించే సహకారాన్ని పొంది నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి ఎమ్మార్వో రవి చంద్రారెడ్డి., ఎంపీ ఓ మోడల్ శ్రీధర్ గౌడ్ ఆర్ఐ రాంబాబు పంచాయతీ కార్యదర్శి అశోక్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగె నర్సింగరావు, యూత్ నాయకులు కొలుగూరి సుమంత్, గడ్డం రజనీకాంత్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి

**చిట్యాల మే7 (జనంసాక్షి):** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి ,షాదీముబారక్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చిట్యాల, టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 47 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతులమీదుగా అందజేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ అండగా ఉందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇమామ్ బాబాషేక్, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు గూట్ల తిరుపతి, ముఖిరాల మధువంశీకృష్ణ, టేకుమాట్ల మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్, బుర్ర లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.97,143



**పాలకుర్తి, మే 07(జనంసాక్షి):** వల్మీడి శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.97,143 వచ్చినట్లు ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వల్మీడీ దేవాలయంలో 2025 మార్చి 21నుంచి 2025 మే 07 వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలు, 48 రోజుల ఆదాయాన్ని ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప్పలమ్మ టెంపుల్ ఈవో కేకే రాములు పర్యవేక్షణలో లెక్కించినట్లు ఆయన తెలిపారు, హుండీ లెక్కింపులో పాలకుర్తి ఆలయ సూపరిండెంట్ కొత్తపెల్లి వెంకటయ్య, వల్మిడి ఆలయ ఇంచార్జ్ ఓం ప్రకాష్, రాములు, అర్చకులు చక్రవర్తుల సుందరాచార్యులు, ఆలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణం కోసం తవ్వారు, పూడ్చారు

- రాజకీయాల పంతం జనవాసాల ప్రజలకు శాపం
- అర్ధాంతరంగా ఆగిన డ్రైనేజీ పనులు





**పాలకుర్తి, మే 07 (జనంసాక్షి) :** దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించడు అన్న చందంగా పాలకుర్తిలో ప్రత్యేక అధికారుల పాలన తయారైందని పాలకుర్తి ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో గల మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు ఇంటి సమీపంలో గల ఇరువైపులా జనవాసాలు భారీ వర్షాలకు నీట మునగడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనవాసాల్లో నిలిచే నీటిని తొలగించేందుకు మాజీ జెడ్పిటిసి ఇంటి సమీపంలో డ్రైనేజీని నిర్మించేందుకు ఏప్రిల్ 23న పనులకు గుత్తేదారు శ్రీకారం చుట్టారు. డ్రైనేజీ నిర్మాణ పనులకు తవ్వకాలు ప్రారంభించి 15 రోజులు గడిచినప్పటికీ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టకుండానే తవ్విన కాలువను బుధవారం పూడ్చివేశారు. రాజకీయ పంతాల వల్లనే డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆటంకాలు జరిగాయని, జనవాసాలకు శాపంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం 15 ఫైనాన్స్ కమిషన్ లో భాగంగా మూడు లక్షల ఎఫ్ ఎఫ్ సి నిధులు జిల్లా పరిషత్ నుండి మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యుని వాటకు మంజూరయ్యాయని తెలిపారు. మంజూరైన నిధులతో మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులు చేసేందుకు భూమి పూజ చేశారని తెలిపారు. పుస్కూరి శ్రీనివాసరావు ఇంటి సమీపంలో అక్కడి ప్రజలు వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నారని మొరపెట్టుకోవడంతో డ్రైనేజీ నిర్మాణ పనులకు గ్రామపంచాయతీ అనుమతులు ఇచ్చిందని వివరించారు. మాజీ జెడ్పిటిసి ఇంటి నుండి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నుండి వహీద్ కోళ్ల ఫారం వరకు 40 ఫీట్ల వెడల్పుతో గతంలో గ్రామ పంచాయతీ రోడ్డుకు అనుమతులు తీసుకుందని వివరించారు. ఇండ్ల నిర్మాణానికి గ్రామపంచాయతీ అనుమతులు ఇచ్చినప్పటికీ 40 ఫీట్ల దూరంలో ఇళ్ల నిర్మాణం చేపట్టకుండా 30 ఫీట్లకే ఇండ్లను నిర్మించుకోవడంతో డ్రైనేజీ పనులకు ఆటంకం ఏర్పడిందని వివరించారు. 40 ఫీట్ల రోడ్డు వెడల్పులో డ్రైనేజీ నిర్మించాలని కొంతమంది రాజకీయ నాయకులు పట్టు పట్టడంతో, 30 ఫీట్లకే డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని మరి కొంతమంది రాజకీయ నాయకులు పట్టుబట్టారు. రాజకీయ పంతాలతో డ్రైనేజీ నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో, డ్రైనేజీ నిర్మాణానికి తవ్విన తవ్వకాలను పూడ్చి వేయడంతో స్థానికుల్లో నిరాశే మిగిలింది. డ్రైనేజీ నిర్మాణ పనుల ప్రదేశంలో డ్రైనేజీ నిర్మాణాలను చేపడితే ఆ ప్రాంతంలో ఉన్న జనవాసాలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఉంటాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోని డ్రైనేజీ సమస్యను పరిష్కరించి డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టి ప్రజలను ఆదుకోవాలని కోరారు. డ్రైనేజీ పూడ్చివేతపై పంచాయతీ కార్యదర్శి వెంకటాచారిని వివరణ కోరగా డ్రైనేజీ నిర్మాణానికి నిధులు రావేమోనని గుత్తేదారు పనులు చేయడం లేదని తెలిపారు.



## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలి

**చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ....**

**చెన్నారావుపేట, మే7 (జనం సాక్షి):** గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అన్నారు. బుధవారం చెన్నారావుపేట పాత సొసైటీ కార్యాలయం, అక్కల్ చెడ, కోనాపురం, ఉప్పరపల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. అకాల వర్షాలు పడుతున్నందున ధాన్యం కొనుగోళ్లను వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే ముందు తేమ శాతాన్ని చూసుకొని తీసుకురావాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో హమాలీల సంఖ్యను పెంచుకొని కాంటాలు వెంట వెంటనే పెట్టించాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం ఇంచార్జిలు మహమ్మద్ సలీం, రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

- జిల్లా వైద్య అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్




**మహబూబాబాద్ ప్రతినిధి ,మే.7 (జనం సాక్షి) :** జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్ర బాగాన ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్ ప్రోగ్రాం అధికారులతో జరిపిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ రానున్న రోజులలో ఎండల తీవ్రత 44 డిగ్రీల పైకి చేరే అవకాశాలు ఉన్నట్లు మహబూబాబాద్ జిల్లాలోని ప్రజలకు హీట్ వేవ్ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, ఓ ఆర్ ఎస్ మరియు జింక్ కార్నర్లను ఏర్పాటు చేయాలని, జాతీయ ఉపాధి హామీ పథకం కింద పని చేసే కార్మికుల పట్ల శ్రద్ధ వహించి ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. రానున్న వర్షాకాలానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై కీటక జనిత వ్యాధులను నివారించడానికి ముందస్తుగానే యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని నియంత్రణ చర్యలను చేపట్టాలని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రతి మండలంలో, జిల్లాలో రాపిడ్ యాక్షన్ టీమ్ లను ఏర్పాటు చేయాలని ప్రోగ్రాం అధికారులను ఆదేశించారు. జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో విధిగా తెమడ పరీక్షలు నిర్వహించి, ఒకవేళ పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స ను అందించాలని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో సాదారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిని సన్మానించిన మానుకోట రోటరీ క్లబ్ బాధ్యులు



**మహబూబాబాద్ బ్యూరో, మే 07(జనం సాక్షి):** బుధవారం రోటరీ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వ ర్యంలో 2024 -25 సంవత్సరానికి గాను10వ తరగతి పరీక్ష ఫలితాలలో మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు గూడూరు నాగేశ్వరావు మాట్లాడుతూ జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపినందుకుగాను జిల్లా విద్యాశాఖను రోటరీ క్లబ్ తరఫున హృదయపూర్వకంగా అభినందిస్తున్నామని, ఈ అద్భుతమైన ఫలితాల సాధనలో భాగస్వాములైన జిల్లా మరియు మండల విద్యాశాఖ అధికారులు, సిబ్బంది మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏడి రాజేశ్వరరావు, ఏ సి జి ఈ మందుల శ్రీరాములు, ఏ ఎమ్ ఓ ఆజాద్, ఏ ఎస్ సి ఓ సంతోష్, రోటరీ క్లబ్ కార్యదర్శి వేమిశెట్టి కిషోర్ కుమార్, సభ్యులు బొల్లం శ్రీనివాస్, కళ్లెం వెంకటరెడ్డి, సాదు మహిపాల్ రెడ్డి, రామరాజు శంతన్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**శాయంపేట, మే 7 (జనంసాక్షి):** శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన కొంగరి అకేంమ్మ మరియు కొంగరి వెంకటయ్య, కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ ,చిట్టి రెడ్డి మల్లారెడ్డి ,ఎర్ర రాకేష్ రెడ్డి ,ఎర్ర తిరుపతిరెడ్డి, కానుగుల నాగరాజు, లడే శివ, మేకల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి ఉత్సవ వేడుకలు



**స్టేషన్ ఘన్పూర్, మే 07 ( జనం సాక్షి ) :** మండలంలోని తాటికొండ గ్రామంలో వేంచేసి యున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి 3 వ వార్షికోత్సవం వేడుకలు బుధవారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి 3 వ వార్షికో త్సవం పురస్కరించుకుని శ్రీవిశ్వవసునామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమి బుధవారం రోజున అర్చకుడు జీడికంటి వారణాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ అమ్మవారికి పంచామృత అభిషేకం, నిత్య అర్చన కార్యక్రమాల తోపాటు విశేషంగా మూలమంత్ర హవనాధి (హోమం) కార్యక్రమ పూజలు ఘనంగా నిర్వహించారు. సాయంకాలము మహిళలు బోనాల ను డప్పు చప్పులతో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మ వారి ముందుపెట్టి మొక్కలు చెల్లించుకున్నారు.గ్రామం లోని భక్తులందరూ దేవాలయానికి వచ్చి అభిషేక, అర్చనహోమ కార్యక్రమంలోపాల్గొని, బోనాల సమర్పిం చి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్య క్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చల్ల ఉమా సుధీర్ రెడ్డి, అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు, శ్రీ కనకదుర్గ అమ్మవారి ధర్మకర్తల మండలి సభ్యులు పండుగ రాజేశ్వర్, పండుగ బుచ్చ య్య, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అన్ని కుల సంఘాల పెద్దలు, యువకులు, మహిళలు తది తరులు పాల్గొన్నారు.



## అమ్మవారికి ఘనంగా పంచామృత అభిషేకం

**వైభవంగా వాసవి మాత జయంతి వేడుకలు**

**స్టేషన్ ఘన్పూర్, మే 07 (జనం సాక్షి) :** ఆర్య వైశ్య కుల దేవత వాసవి మాత జయంతి వేడు కలు స్టేషన్ ఘన్పూర్ మునిసిపాలిటీ పరిధిలోని శివునిపల్లి నగరేశ్వరాలయంలో గల వాసవి మాత ఆలయ ప్రాంగణంలో బుధవారం అంగరంగ వైభవం గా నిర్వహించడం జరిగింది.ఐవిఎఫ్ ఘనపురం, వాస వి వనిత ప్లాటినం క్లబ్ సభ్యులు, ఆర్య వైశ్య సోదర సోదరీమణులు, సహస్ర కిట్టి పార్టీ సభ్యులు, దాదాపు 150 మంది మహిళలు అమ్మవారికి పంచామృత అభి షేకం చేసి, అలంకరణ, కుంకుమ పూజలు చేసారు. అనంతరం సామూహిక భోజనాలు చేసారు. ఈ కార్య క్రమంలో ఐ వి ఎఫ్ యాదా శ్రీనివాస్, అంచూరి శ్రీ రాములు,జొన్నల మహేందర్, బెలిదే వెంకన్న, పార్సి రంగారావు, గౌరిశెట్టి శ్రీనివాస్,జిల్లా రాములు, సరాబు ఆంజనేయులు, పడకంటి కృష్ణమూర్తి, వెంకట్రాంనర్స య్య, హన్మాంతారావు,పార్సి జమునరాణి,సౌభాగ్యం, నిర్మల,వనితక్లబ్ గన్ను కళావతి,పోకల స్వర్ణమంజుల, గన్ను జయలలిత తదితర భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విద్యార్థులకు సమ్మర్ క్యాంపు

**పాలకుర్తి, మే 07(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు 8 నుంచి 25 వరకు యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభరాణి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఆటలు, కరాటే, డ్యాన్స్, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్ లో శిక్షణ ఇచ్చేం దుకు సమ్మర్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు క్యాంపు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. 6 నుంచి 18 సంవత్సరాల, వయసున్న విద్యార్థులందరు క్యాంపులో శిక్షణ పొందాలని సూచించారు. వివరాలకు 9493039703 9441771542 అసక్తి గల విద్యార్థులు గల నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.

# ప్రమాదాలను నివారించేందుకు భద్రతా ప్రమాణాలు పాటించాలి

- తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- డిఈ ఆపరేషన్ ఘనపూర్ వై రాంబాబు
- విజయవంతంగా విద్యుత్ భద్రతా వారోత్సవాల ముగింపు



**స్టేషన్ ఘన్పూర్, మే 07 ( జనం సాక్షి )** :ప్రమాదాలను నివారించేందుకు భద్రతా ప్రమాణాలు పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిఈ ఆపరేష న్ ఘనపూర్ వై రాంబాబు అన్నారు. ఎన్పిడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ బుధవారం వరకు విద్యుత్ భద్రతావారోత్సవాల్లో భాగంగా పెద్ద ఎత్తున కార్యక్రమా లు నిర్వహించి సిబ్బందితో పాటు వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించామని ఘన పూర్ డిఈ వై రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ భద్రతా వారోత్సవాల ముగిం పు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పైఅధికారుల ఆదేశాలతో విజయవంతంగా విద్యుత్ భద్రతావారోత్స వాలు పూర్తి చేశామని,ప్రమాద రహిత సంస్థగా మార్చ డమే ఏకైక లక్ష్యంతో ముందుకు వెళ్తు న్నామన్నారు. అందుకు ఇప్పటికే అవగాహణ కల్పించి అవసరమైన భద్రతాపరికరాలు ఎర్త్ కట్టెలు,చేతి తొడుగులు,శిరకవ చాలు లాంటి వివిధ సామాగ్రి ఘనపూర్, పాలకుర్తి ఏడీఈ లు రణధీర్ రెడ్డి, శ్రీనివాస్ ద్వారా సిబ్బందికి చేరవేశామన్నారు. వినియోగ దారులు విద్యుత్ సరఫ రాలో ఎలాంటి అంతరాయం ఏర్పడినా అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ 1912 నంబర్ కు సమాచారం అందించాలన్నారు.విద్యుత్ నియంత్రికల వద్ద సొంతం గా ఫ్యూజులుమార్చడంకాని,స్థంబాల మీద కాలిపోయి న తెగిపోయిన తీగలను సరిచేయడం లాంటివి చేయ కూడదని చెప్పారు. విద్యుత్ పరంగా ఎలాంటి అంత రాయంఏర్పడినా దగ్గరలోఉన్న సిబ్బందికి సమాచారం అందించాలని, నాణ్యమైన విద్యుత్ పరికరాలను మాత్రమే వాడాలన్నారు. రైతులు వ్యవసాయ బోరు బావుల వద్ద ఆటోమేటిక్ స్టాటర్లను తొలగించి కేపాసి టర్లను అమర్చి విద్యుత్ పొదుపును పాటించాలన్నా రు. ఈ వేసవిలో లోఓల్టేజ్, ఓవర్లోడ్ సమస్యలు తలె త్తకుండా ఉండేందుకు విద్యుత్ ఉపకేంద్రాల్లో అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్లతోపాటు ఫీడర్లను, పట్టణ పరిధిలో అదనపు విద్యుత్ నియంత్రికలను, వదులుగా ఉన్న తీగలనుగుర్తించి మధ్యస్థంబాలు అమర్చి జరగబోయే ప్రమాదాలను నివారించేందుకు అన్ని జాగ్రత్తలు తీసు కున్నామన్నారు.వినియోగదారులు బకాయిలు లేకుం డా విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలన్నారు విద్యుత్ సిబ్బంది ఫీల్డులో జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా లైన్ క్లియర్ తీసుకున్న సంధర్భాల్లో ఎర్త్ కట్టెలు తప్పకుండా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు శంకర్, లక్ష్మీ నారాయణ, శివకుమార్, విశ్వ సాహితీ,రణధీర్ రావ్, సత్తయ్య,లైన్ ఇన్స్పెక్టర్ యాద గిరి,లైన్ మెన్ లు శ్రీధర్, సుధాకర్,అన్వర్ పాష, సబ్ ఇంజనీర్లు,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అందుకోవాలి

- టీఎన్జీవోస్ జిల్లాకార్యదర్శి మేడి చైతన్య గౌడ్
- విద్యర్థులు అన్ని రంగాలలో రాణించాలి
- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్ల పల్లి రాజేందర్ గౌడ్

**ములుగు ప్రతినిధి, మే 07(జనంసాక్షి) :** విద్యార్థులు ఉన్నత చదువులు చదివిఅన్ని రంగాలలో రాణించాలని టిఎన్జీవోస్ మహిళా విభాగం జిల్లా కార్యదర్శి మేడి చైతన్య గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ గౌడ విద్యార్థుల కు పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రం లోని గాంధీ బొమ్మ సెంటర్ లోని మీటింగ్ హాల్ లో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్ గౌడ మెరిట్ విద్యార్థులకు ఆత్మీయ సన్మానం తో పాటు షీల్డ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడి చైతన్య గౌడ్, గొల్లపల్లి రాజేందర్ గౌడ్ లు హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ముందుకు సాగాలని అన్నారు. ఎవ్వరు దోసుకొని ఆస్థి చదువు మాత్రమే అని అన్నారు. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ, గత నాలుగు సంవత్సరాల నుండి సంఘం ఆధ్వర్యంలో గౌడ విద్యార్థులను ఉన్నత చదువు లో ముందుకు పోవుటకు ప్రోత్సహించడం కోసం విద్యార్థులను సన్మానంతో పాటు సీల్డ్ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. కార్యక్రమానంతరం టెన్త్ ఇంటర్ లో మెరిట్ సాధించిన 30 మంది విద్యార్థులను సన్మానం చేసి మెమొంటోస్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కైరి అనిల్ కుమార్ గౌడ్, మోడం భద్రయ్యగౌడ్, కల్లు గీత కార్మిక సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు చౌవాని స్వప్న గౌడ్, పాలకుర్తి మధు గౌడ్, పాలకుర్తి సాయిబాబా గౌడ్, మెరుగు సుధాకర్ గౌడ్, ముప్పే పెల్లి శ్రీహరి గౌడ్ తో పాటు 40 మంది పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతులు ప్రదానం

**భీమదేవరపల్లి, మే 07(జవం సాక్షి) :** మండల కేంద్రంలోని స్థానిక హై స్కూల్ క్రీడా మైదానంలో నిర్వహించబడిన రెండు రోజుల క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. రెండు రోజుల పాటు సాగిన ఈ పోటీల్లో వివిధ గ్రామాల నుండి వచ్చిన 8 జట్లు పాల్గొన్నాయి. ఉత్సాహంగా జరిగిన ఫైనల్ పోటీలో భీమదేవరపల్లి మొదటి ప్రైజ్, వంగర రెండవ ప్రైజ్ విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఇరు జట్లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడా భిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజేతలకు శు భాకాంక్షలు తెలిపిన ప్రముఖులు, యువతలో క్రికెట్ పట్ల ఆసక్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలు అశోక్, ప్రవీణ్, బొల్లంపల్లి వేణు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీ మాత జయంతి వేడుకలు

**ఏటూరునాగారం, మే 07(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణంలో బుధవారం వాసవీ జయంతి సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నుండి గణపతి పూజా, కుంకుమ పూజా, అమ్మవారికి అభిషేకం, నివేదన అనంతరం ఒడిబియ్యం కార్యక్రమం అర్చకులు ఎల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ, భాను ప్రకాష్ శర్మ లు, కమిటీ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్నాయిగూడెం, చుట్టూ ప్రక్కల గ్రామాల ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు 20 జంటలుగా కూర్చొని, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అర్చకులు వాసవీ మాత యొక్క విశిష్టత ను తెలియ చేశారు. ఆర్యవైశ్య కుల దేవత అయిన వాసవీ జయంతి కార్యక్రమం మండు వేసవిలో రావడం, అత్యంత భక్తి శ్రద్ధలతో ముందు పడి కుటుంబాలు ఐక్యతతో కార్యక్రమంలో పాల్గొనడం వలన ఆశీస్సులు పొందగలం అని ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల విశ్వాసం, నమ్మకం, అనంతరం విచ్చేసిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వైశ్య కుటుంబ సభ్యులకు అయ్యప్ప దేవాలయం చైర్మన్ బోలుసాని గౌరీ శంకర్ కవిత దంపతులు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బచ్చు సతీష్, ప్రధాన కార్యదర్శి గంజి, రమేష్, కోశాధికారి గుంత రమేష్, ఉపాధ్యక్షుడు చందు, పెద్దలు స్వామి, సత్యనారాయణ, మాధవ్, శ్రీనివాస్, నాగేశ్వరరావు తో పాటు సభ్యులు శేఖర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

**బచ్చన్నపేట మే 7 (జనంసాక్షి) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కంగారెడ్డి అన్నారు. బుధవారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశాలో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు ఉడియం చేస్తూ అన్ని వర్గాల అన్ని రంగాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రజలపై మోయలేని భారాలు వేస్తూ పెట్రోల్ డీజిల్ అనేక నిత్యవసర వస్తువుల ధరల భారాలు వేస్తూ కార్మికుల చట్టాలను కొల్లగొడుతూ రైతుల నడ్డి విరిచే నల్ల చట్టాలను తీసుకొస్తూ అనేకమైన ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అనేకమైనటువంటి హామీలు ఇస్తూ ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయకుండా ప్రజలు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తారని ఎదురుచూస్తున్నారని రైతులకు సక్రమంగా రుణమాఫీ చేయకుండా అలాగే రైతుబంధు వేయకుండా మహిళలకు ఇచ్చినటువంటి 2500 రూపాయలను ఇవ్వకుండా ఇందిరమ్మ ఇళ్లల్లో అనేక కొర్రీలు పెడుతూ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేస్తున్నటువంటి పరిస్థితి ఉందన్నారు.ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలు పెద్ద ఎత్తున ఎదురు తిరగ తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్. మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య. అన్నేబోయిన రాజు. భైరగొని బల రాములు. ఇంజ ఎల్లయ్య. గోల్కొండ ఈదమ్మ పాల్గొన్నారు

## రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలి

**పరకాల, మే 7 (జనం సాక్షి):** వర్షాకాలం రబి పంటలకు రైతులు సిద్ధమవుతున్న వేళ వారికి నాణ్యత ప్రమాణాలు కలిగిన ఎరువులను, విత్తనాలను ఖచ్చితమైన బిల్లుతో మాత్రమే విక్రయించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం రోజున జిల్లా పరిధిలోని వివిధ మండలాల కు చెందిన ఎరువులు, పురుగు మందులు, విత్తన డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. రైతులకు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మకుండా, వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో పిఓఎస్ మిషన్ల ఆధారంగా డీలర్ల వద్ద గల ఎరువులను విక్రయించాలన్నారు. నాసిరకం విత్తనాలు అమ్మతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టాక్ బోర్డులు స్టాక్ రిపోర్టులు ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలని కోరారు.

# సికేఎం హాస్పిటల్ సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**వరంగల్ ఎంజీఎం, మే 7(జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ముందుగా సికేఎం హాస్పిటల్ వరంగల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు నిర్వహిస్తున్న కాంప్రెన్సివ్ అబార్షన్ కేర్ శిక్షణ శిబిరమును సందర్శించినారు. అక్కడి ఆర్ ఎమ్ ఓ డాక్టర్ మురళి మరియు సిబ్బందితో కలిసి శిక్షణ వసతులను సి కె ఏం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. అనంతరము ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గీసుకొండ పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ధర్మారం ఉకల్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సంగెంలో పర్యటించి వైద్యాధికారులను , వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగినది.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు.సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు.ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు.కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. వైద్యాధికారులు మరియు సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేయడం జరిగినది. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపినారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నది కాబట్టి ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని ఎండ దెబ్బకు గురి అయిన వారికి ప్రథమ చికిత్స చేయాలని మరియు ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో మరియు ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఓఆర్ఎస్ కార్నర్ పెట్టాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు సికేం హాస్పిటల్ ఆర్ఎంవోలు డాక్టర్ మురళి డాక్టర్ సత్యజిత్,డాక్టర్ వంశీకృష్ణ , పల్లె దావకాన డాక్టర్లు,ఎల్డి కంప్యూటర్ నాగరాజు, మరియు వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.